





# ఏ లైన్ రగ్లాన్ డ్రెస్

**ఈ ట్యుటోరియల్ లో మనం ఒక అందమైన ఏ లైన్ డ్రెస్ ని ఎలా కుట్టాలో నేర్చుకుంటాం.**

## కావాల్సిన మెటీరియల్

60 అంగుళాల వెడల్పుగల 3.5 మీటర్ల పొడవు ఫ్యాబ్రిక్.
ఏ లైన్ రగ్లాన్ డ్రెస్ కి కావాల్సిన టెంప్లేట్ ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండ డౌన్ లోడ్ చేసుకోవచ్చు.
చాక్ పీస్
ఒక కత్తెర
పిన్నులు
దారం
ఇంక సిద్ధంగా ఉన్న బియాస్ స్ట్రిప్


మనం టెంప్లేట్ ప్రకారం ఒక ఫ్రంట్, బ్యాక్ ఇంకా స్లీవ్ ముక్కలని ఎలా కట్ చేసుకోవాలో నేర్చుకుందాం, అలాగే స్లీవ్ ని ఫ్రంట్ కి, బ్యాక్ పీసులకి కుట్టటం ఎలాగో, పక్కకుట్లు వేయడం ఇంకా స్లీవ్ కి, బాటమ్ కి హెమ్మింగ్ చేయటం, చివరికి నెక్ లైన్ తో పూర్తి చేద్దాం.

## స్టెప్ 1 : టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్

ఫ్యాబ్రిక్ మడతలు తీయడంతో మనం దీన్ని ప్రారంభిద్దాం. వీడియోలో చూపించినట్టుగా అన్ని మడతలను ఓపెన్ చెయ్యాలి. చేసి, రాంగ్ సైడ్ పైకొచ్చేలా పరవాలి. ఆ తర్వాత ఫ్యాబ్రిక్ ని మూడొంతులు మడిచి, దాని మీద మార్క్ చేసిన ఫ్రంట్ టెంప్లేట్ ని పెట్టుకోవాలి. గుర్తుంచుకోండి, మడతను ఫ్యాబ్రిక్ ని మడిచిన వైపే ఉంచుకోవాలి. తర్వాత, కొన్ని బీడెడ్ పిన్నులు తీసుకుని ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ కదలకుండా ఉండటానికి కొన్ని పిన్నులు పెట్టుకోవాలి. సులభంగా మార్క్ చేసుకోవటానికి వీలుగా ఆ పిన్నులు ఫ్యాబ్రిక్ రెండు పొరల గుండా వెళ్ళిందా అని చూసుకోండి. పిన్నులు పెట్టుకున్న తర్వాత, ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ ని మార్క్ చేసుకోవాలి. ఇలాచేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి లేదంటే మీ డ్రెస్ ప్యాటర్న్ పాడైపోవచ్చు. మార్క్ చేసుకోవటం అయిపోగానే, టెంప్లేట్ ని తీసేసి, ఒక కత్తెర తీసుకోండి. మార్క్ చేసుకున్న దాని పక్కనుంచి చేయి కదలకుండా జాగ్రత్తగా కట్ చేసుకోండి, ఇప్పుడు మన ఫ్రంట్ పీస్ ని కట్ చేయటం అయిపోయింది. మడతపెట్టి, కుట్టటం కోసం ఒక పక్కన పెట్టేయండి.బ్యాక్ పీస్ కోసం  మిగిలిన ఫ్యాబ్రిక్స్ ని కూడా ఈ వీడియోలో చూపించినట్టుగా కట్ చేయని సైడ్ ని సగానికి మడుచుకుని, ఫ్యాబ్రిక్ మీద బ్యాక్ పీస్ టెంప్లేట్ ని పెట్టాలి. ఎటువైపు మడత ఉందో ఆ మడత మీదే పెట్టటం మర్చిపోకండి.ఇప్పుడు పిన్నులు పెట్టుకోండి. ఫ్యాబ్రిక్ కి మొత్తం టెంప్లేట్ ని పిన్ చేసుకోండి, చాక్ పీస్ తో దాని మీద టెంప్లేట్ ని గీసుకోండి. గియ్యడం అయ్యాక ఒక కత్తెర తీసుకుని, ఆ మార్కుల వెంటే కట్ చేసుకోండి, ఇప్పుడు మీ ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీస్ రెండూ సిద్ధమయ్యాయి.









తర్వాత మనం స్లీవ్ విషయానికి వద్దాం, మిగిలిన ఫ్యాబ్రిక్ ముక్కని తీసుకుని, ఇక్కడ చూపిస్తున్నట్టుగా మడుచుకోండి. రీక్యాప్ కోసం ఇది రాంగ్ సైడ్, ఇది రైట్ సైడ్. ఇప్పుడు మార్క్ చేసిన స్లీవ్ టెంప్లేట్ ని తీసుకుని దాన్ని ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోండి. ఫ్రంట్, బ్యాక్ ముక్కలకి చేసినట్టుగానే, మనం స్లీవ్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ కి పిన్ చేసుకోవాలి, ఆ తర్వాత ఒక చాక్ పీస్ తో దాన్ని గీసుకోవాలి. ట్రేస్ చేయటం అయ్యాక, టెంప్లేట్ ని తీసేయండి, మార్క్ చేసిన భాగాన్ని కత్తెరతో కట్ చేసుకోండి. ఇప్పుడు మనకి స్లీవ్ ముక్కలు సిద్ధమయ్యాయి.

ఒకసారి స్లీవ్ కొలతలని చూద్దాం.















## స్టెప్ 2: ఫ్రంట్, బ్యాక్ పీసులకి స్లీవ్స్ ని జాయిన్ చేయటం


ఇప్పుడు మనం దీన్ని కుట్టటానికి సిద్ధం చేసుకోవటానికి అన్ని ముక్కలకి పిన్నులను పెట్టుకోవాలి. స్లీవ్స్ ని తీసుకుని వీడియోలో చూపించినట్టుగా ఫ్రంట్ పీస్ కి సరిగ్గా పక్కనే పెట్టుకోవాలి. మనం ఇప్పుడు రాంగ్ సైడ్ మీదే పని చేస్తున్నామని గుర్తుంచుకోండి. ఫ్రంట్ పీస్ ని, స్లీవ్ ని వీడియోలో చూపించినట్టుగా ఖచ్చితంగా కలిపి పిన్ చేసుకోవాలి. రైట్ సైడ్ రైట్ సైడ్ కి ఉండాలి. ఇలాగే ఇంకోవైపుకి కూడా చేసుకోవాలి.

ఇప్పుడు మనం వెనుక ఫ్యాబ్రిక్స్ ని తీసుకుని దాన్ని ఎటాచ్ చేయాలి. లోపలి వైపు పైకి వచ్చేలా పరిచి వీడియోలో చూపించినట్టుగా దానికి స్లీవ్స్ ని పిన్ చేసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన స్టెప్, పీసులన్నిటికీ సరిగ్గా పిన్నులు పెట్టుకోవాలి.

అది అయ్యాక, ఇక మనం కుట్టటం మొదలుపెడదాం. ఫ్యాబ్రిక్ ని మీ ఉషా డ్రీమ్ మేకర్ 120 మెషిన్ దగ్గరకు తీసుకువెళ్లండి, మెషిన్ ని స్ట్రయిట్ స్టిచ్ మోడ్ లో ఉండేలా చూసుకోవాలి. కుట్టటం మొదలుపెట్టండి, కుడుతూ పిన్నులను తీసేయండి. మనం పిన్నులు పెట్టిన నాలుగువైపుల్ని కుట్టాలి. రగ్లాన్ డ్రస్ ఫ్రంట్ ఇంకా బ్యాక్ కి స్లీవ్ ని ఎటాచ్ చేయండి. వెనుక ఇంకా ముందు ముక్కకి రైట్ సైడ్ స్లీవ్ ని ఎటాచ్ చేయండి, ఇదే విధంగా ఇంకోవైపుకి కూడా చేయాలి. ఈ స్టెప్స్ కొంచెం రిపీట్ చేసినట్టు ఉండొచ్చు కానీ చూస్తూ ఉండండి, ఫైనల్ ప్రొడక్ట్ మాత్రం అద్భుతంగా ఉంటుంది. అంతే అయిపోయింది. మీ చివరి కుట్లు ఈవిధంగా ఉండాలి. ఇవెంత చక్కగా ఉన్నాయో చూసారా?











## స్టెప్ 3: నెక్ లైన్ ని పూర్తి చేయటం

ఇప్పుడు మనం నెక్ లైన్ విషయానికొద్దాం. నెక్ లైన్ ని పూర్తి చేయటానికి, దానికి మ్యాచ్ అయ్యే బియాస్ స్ట్రిప్ ని తీసుకోవాలి నెక్ లైన్ కి సరిపోయేలా కొలుచుకోవాలి. ఒక అంగుళం ఎక్కువుగా తీసుకుని, బియాస్ స్ట్రిప్ ని కత్తిరించుకోండి. దాన్ని మీ ఉషా కుట్టు మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళి, క్లోత్ సరైన వైపు ని నెక్ లైన్ కి ఎదురుగా పెట్టి రిబ్బన్ ని పట్టుకోండి. దాన్ని ప్రెస్సర్ ఫూట్ తో అలైన్ చేసుకోండి. బారు కుట్టు కోసం మెషిన్ ని సెట్ చేసుకోండి, కుట్టు పొడవు 2.2 కి సెట్ చేసుకోండి. వీడియోలో చూపిస్తున్నట్టుగా కుట్టటం మొదలుపెట్టండి. మీ హ్యాండీ వర్క్ ఈ విధంగా ఉండాలి. ఇప్పటికి, మనం ఇక్కడితో వదిలేసి మళ్ళీ తర్వాత వద్దాం.

## స్టెప్ 4: స్లీవ్స్, సైడ్ కుట్టు ఇంకా బాటమ్ హెమ్ ని పూర్తి చేయటం

ఇప్పుడు ఆవైపు కుట్టు వేసుకుందాం. స్లీవ్ ఓపెన్ ఎండ్స్ ని తీసుకుని, వీడియోలో చూపించినట్టుగా వాటిని కలిపి జాయిన్ చేసుకోవాలి, ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ కుట్టటం మొదలుపెట్టాలి. డ్రెస్ కింద వరకు అలాగే కుట్టు వేయాలి. ఇంకోవైపుకి కూడా ఇదే విధంగా చేసుకోవాలి, స్లీవ్ దగ్గర మొదలుపెట్టి, బాటమ్ వరకు కుట్టుకుంటూపోవాలి.

అది కుట్టటం పూర్తయ్యాక, లిస్ట్ లో తరువాత చేయాల్సింది స్లీవ్స్ కి హెమ్మింగ్. వీడియోలో చూపించినట్టుగా స్లీవ్ ని బయటవైపుకి రెండుసార్లు అరంగుళం ఫోల్డ్ చేసుకోవాలి. ఫ్రీ ఆమ్ ని కుట్టటానికి సర్క్యులర్ సీమ్స్ ని సులభంగా ఉండటానికి మెషిన్ యాక్సెసరీ బాక్స్ ని తీసేయండి. ప్రెస్సర్ ఫూట్ తో స్లీవ్ అంచుని అలైన్ చేసుకుని, కుట్టటం మొదలుపెట్టండి. మొత్తం కుట్టుకోండి. ఏ పొరపాట్లు జరగకుండా ఉండాలంటే కుట్టేటప్పుడు అడ్జస్ట్ చేసుకుంటూ కుట్టాలి. దారం కట్ చేసుకుని, ఇదే విధంగా ఇంకోవైపు కూడా కుట్టాలి. మీ ఫైనల్ స్టిచెస్ ఈ విధంగా ఉండాలి. ఇది అయ్యాక, ఇప్పుడు డ్రెస్ బాటమ్ కి వెళ్లాలి. చేతులని సరిగ్గా రెండుసార్లు మడుచుకుని అంతా కుట్టాలి. ఏవైనా దారాలు ఉంటే కట్ చేసుకోండి. ఇది మీ డ్రెస్ కి నీట్ ఫినిష్ ని ఇస్తుంది. శెభాష్. డ్రెస్ దాదాపుగా కుట్టేసాం. మిగిలిన నెక్ లైన్ గుర్తుందిగా? ఇప్పుడు దాని సంగతి చూద్దాం. నెక్ హెమింగ్ కోసం చేతితో కుట్టు వేయాలి. రిబ్బన్ ని డ్రెస్ లోపలి వైపుకి వెనక్కి మడిచి కుట్టాలి, కుట్టండి, కుట్టండి. నెక్ అంతా కుట్టుకోవాలి. మీ కుట్టు ఈ విధంగా ఉండాలి. ఇదిగో కుట్టటం అయిపోయింది. పర్ఫెక్ట్ ఏ లైన్ రగ్లాన్ డ్రెస్ ని కుట్టటానికి కావాల్సినవన్నీ చేసేసాం.

అద్భుతంగా ఉందికదా? మేం చెప్తున్నాం, మమ్మల్ని నమ్మండి, మీరు ఏ లైన్ డ్రెస్ ని కుడుతున్నప్పుడు ఏ పొరపాటు జరగదు, అవి కుట్టటానికి సులభంగా ఉండటం మాత్రమే కాదు, ప్రతి బాడీ టైప్ కి, సైజ్ కి అవి కాంప్లిమెంట్ కూడా. మీరు కూడా వేసుకుని చూసి, మీ అభిప్రాయాన్ని మాకు చెప్పండి. మర్చిపోకుండా లైక్ చేయండి, కామెంట్చేయండి, షేర్ చేయండి.

